RNI-TELTEL/2017/72695

17 జనవరి 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :317

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


## రిమోట్ ఓటింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం



రిమోట్ ఓటింగ్ విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ చెప్పారు. రిమోట్ ఓటింగ్ విధానం పద్ధతి ఇండియాలో అవసరం లేదని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలే రిమోట్ ఓటింగ్ విధానాన్ని పక్కన పెడుతున్నాయని చెప్పారు. రిమోట్ ఓటింగ్ విధానంపై బీఆర్ఎస్ లో చర్చించి.. ఈనెల 30వ తేదీలోపు కేంద్ర ఎన్నికల కమిషన్ కు లిఖిత పూర్వకంగా పార్టీ అభిప్రాయం తెలుపుతామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఈసీ సమావేశం నేపథ్యంలో మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు వినోద్ కుమార్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఎన్నికల్లో ఉపయోగిస్తున్న లను హ్యాక్ చేస్తున్నారనే అనుమానాలు, ప్రచారాలు ప్రజల్లో బలంగా ఉన్నాయని వినోద్ కుమార్ ఆందోళన

వివరాలు 2లో..

## కేసీఆర్ యాదాద్రి టూర్..
## ఆర్జిత సేవలు బంద్



హైదరాబాద్(శుభ తెలంగాణ): రేపు సీఎం కేసీఆర్ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోనున్నారు. కేసీఆర్ తో పాటుగా కొందరు జాతీయ నేతలు కూడా స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ క్రమంలో భద్రతా కారణాల దృష్ట్యా ఆలయంలో జరిపే ఆర్జిత సేవలు, నిత్యకల్యాణం కార్యక్రమాలను ఆలయ అధికారులు రద్దు చేశారు. అలాగే ఉదయం 9 నుండి 10

వివరాలు 2లో..

## మధ్యతరగతి వారిపై ఎప్పుడూ
## పన్నులు వేయలేదు



- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్
- మధ్యతరగతి కష్టాలు తనకు తెలుసని వెల్లడి
- తాను కూడా మధ్యతరగతి నుంచే వచ్చానని వివరణ

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వార్షిక బడ్జెట్ ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా

వివరాలు 2లో..

# ధర్మ యుద్ధం..
# తెలంగాణ సిద్ధం

- బీఆర్ఎస్ తొలి బహిరంగ సభ రేపే
- రానున్న జాతీయ నేతలు.. దేశం చూపు ఖమ్మం వైపు బీఆర్ఎస్
- ధూంధాంచలో ఖమ్మం
- విపక్ష ఐక్యతకు సంకేతంగా నిర్వహణ
- ఉత్తర-దక్షిణ సంగమ ప్రతీకగా సభావేదిక
- ముగ్గురు సీఎంలతోపాటు పలువురు మాజీ ముఖ్యమంత్రులు, జాతీయ, వామపక్ష నేతలు
- తెలంగాణ మాడల్, రైతు ఎజెండాపై ఆసక్తి



హైదరాబాద్(శుభ తెలంగాణ): భారత రాష్ట్ర సమితి ఉద్యమాల గుమ్మం ఖమ్మం నుంచి కదనశంఖం పూరించనున్నది. తాము తప్ప దేశానికి మరే ప్రత్యామ్నాయమూ లేదని విర్రవీగుతున్న బీజేపీని నిలువరించే సత్తా బీఆర్ఎస్‌కు మాత్రమే ఉన్నదని బుధవారం ఖమ్మంలో నిర్వహించనున్న బహిరంగ సభ నిరూపించనున్నది. టీఆర్ఎస్ నుంచి జాతీయ పార్టీ బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన తర్వాత సొంతగడ్డ తెలంగాణపై నిర్వహిస్తున్న తొలి సభ ఇదే. దేశవ్యాప్తంగా బీజేపీని ఎదుర్కొగల సత్తా ఉన్న పార్టీ కోసం ఎదురుచూస్తున్న దేశానికి సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ఆశాకిరణంలా దర్శనమిచ్చింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం వేదికగా దేశగతిని మార్చే కార్యాచరణను ప్రకటించనున్నారనే ఆసక్తి అందరిలోనూ నెలకొన్నది. ఈ క్రమంలో ఖమ్మం బహిరంగసభకు సీఎం కేసీఆర్, మరో ముగ్గురు ముఖ్యమంత్రులు, ఒక మాజీ సీఎం, సీపీఐ, సీపీఎం పార్టీల ప్రముఖ నేతలు హాజరుకానున్నారు. ఆప్ జాతీయ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సహా పలు పార్టీల ప్రతినిధులు భారీ ఎత్తున ఖమ్మం బహిరంగ సభకు తరలివస్తున్నారు.

**ఉత్తర, దక్షిణ వారధిగా సభావేదిక**

ఉత్తర, దక్షిణ భారతాలకు ఖమ్మం బహిరంగ సభ వేదిక కానున్నది. ఉత్తర భారత రాష్ట్రాలైన యూపీ, పంజాబ్, ఢిల్లీ నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు, ఒక మాజీ సీఎం.. దక్షిణభారత రాష్ట్రాలైన తెలంగాణ, కేరళ నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు, పార్టీ ప్రముఖులు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి జాతీయ నాయకులు, వివిధ రంగాల ప్రతినిధులతో ఖమ్మం సభ భారత రాజకీయ చరిత్రలో చరిత్ర సృష్టించనున్నదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఏది చేసినా దానికో సైద్ధాంతిక, తాత్విక దృక్పథం ఉంటుందని.. ఈ క్రమంలోనే ఖమ్మం సభలో జాతీయ పార్టీ విధివిధానాలను ప్రకటిస్తారని అభిప్రాయపడుతున్నారు.

**రైతు ఎజెండా.. సకలజనుల పండుగ**

కేంద్రంలో బీజేపీ పాలన సాగిస్తున్న అప్రజాస్వామిక

వివరాలు 2లో..

## 24న కొండగట్టులో
## 'వారాహి'కి పవన్ కల్యాణ్
## ప్రత్యేక పూజలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాద్ – ఈ నెల 24వ తేదిన జనసేనాని పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్నను దర్శించుకోనున్నారు.. ఏపీలో తలపెట్టిన బస్సు యాత్ర కోసం సిద్ధం చేసి

వివరాలు 2లో..

## 40% టీచర్లకు బదిలీలు

**జీవో 317లో బదిలీ అయిన వారికి నో చాన్స్**

**ఏడు వేలకుపైగా ఎస్జీటీలు ఖాళీ**



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా రాష్ట్రంలో దాదాపు 40% మంది టీచర్లు బదిలీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో 1.20 లక్షల మంది ఉపాధ్యాయులు ఉండగా.. వీరిలో 40 వేల పైచిలుకు టీచర్లు బదిలీ

వివరాలు 2లో..

## ఒకే కుటుంబంలో
## నలుగురి ఆత్మహత్య



- హబ్సిగూడలో అపార్ట్ మెంట్ లో విషాదకర ఘటన
- మృతుల్లో నాలుగేళ్ల చిన్నారి
- కుటుంబ కలహాలే కారణమనే అనుమానం

వివరాలు 2లో..

## మహిళలపై ఆంక్షలను రద్దు చేయం

- తాలిబాన్ల పాలనలో స్వేచ్ఛను కోల్పోయిన మహిళలు
- షరియా చట్టం నీడన దుర్భర జీవితం
- షరియా చట్టానికి లోబడే అన్ని అంశాలను నియంత్రిస్తామన్న తాలిబాన్ ప్రతినిధి

వివరాలు 2లో..



హైదరాబాద్(శుభ తెలంగాణ):ఆఫ్ఘనిస్థాన్ లో మహిళలకు ఏ మాత్రం స్వేచ్ఛ లేదనే విషయం తెలిసిందే. తాలిబాన్ల పాలనలో తమ హక్కులను కోల్పోతూ వారు అత్యంత కఠినమైన షరియా చట్టం నీడలో బతుకుతున్నారు. ప్రపంచ దేశాల నుంచి వ్యతిరేకత వస్తున్నప్పటికీ తాలిబాన్లు వారి పద్ధతిని మార్చుకోవడం లేదు.

## మహిళలకు ఏడాదికి
## రూ.24 వేలు ఇస్తాం



- త్వరలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు
- పథకాలపై నమ్మకం పెట్టుకున్న కాంగ్రెస్
- ఇప్పటికే 'గృహ జ్యోతి' పథకం ప్రకటన
- ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్
- తాజాగా 'గృహ లక్ష్మి' పథకం
- మహిళలకు నెలకు రూ.2 వేలు

వివరాలు 2లో..

## తక్షణమే పీఆర్సీ
## ఏర్పాటు చేయాలి



- పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలన్న సంజయ్
- పెంచిన జీతాలను జులై 1 నుంచి ఇవ్వాలంటూ డిమాండ్
- ఉద్యోగులను అడుగడుగునా మోసం చేస్తున్నారంటూ విమర్శ
- లేకపోతే బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరిక

వివరాలు 2లో..

# హైదరాబాద్‌లో సిఐ4ఆర్

## తెలంగాణకు మరో ప్రతిష్ఠాత్మక సంస్థ

## డబ్ల్యూఈఎఫ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం




హైదరాబాద్(శుభ తెలంగాణ): పలు అంతర్జాతీయ సంస్థలకు కేంద్రంగా విలసిల్లుతున్న హైదరాబాద్ నగరానికి మరో సంస్థ రానుంది. ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్)కు చెందిన సీ4ఐఆర్ (సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్) కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో దీనికి సంబంధించిన ఒప్పందంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు సమక్షంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరేమీ జర్గన్స్, రాష్ట్ర ప్రభుత్వ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అధ్యక్షుడు బోర్గ్ బ్రెండేతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. నాలుగు ఖండాలలో విస్తరించిన డబ్ల్యూఈఎఫ్ నాలుగో పారిశ్రామిక విప్లవం నెట్‌వర్క్‌లో తెలంగాణ 18వ కేంద్రం కానున్నది. జీవశాస్త్రాలు(లైఫ్ సైన్సెస్), ఆరోగ్య

వివరాలు 2లో..

# చరిత్ర మార్చేలా ఖమ్మం సభ

- దేశానికి సీఎం కేసీఆర్ దిశానిర్దేశం
- వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు
- దిగ్విజయం చేద్దాం: మంత్రి పువ్వాడ
- కార్యకర్తలతో సన్నాహక సమావేశం



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఖమ్మంలో బుధవారం చరిత్ర తిరగరాసేలా బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు సభ ఇన్‌చార్జి, మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సోమవారం సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ, యావత్ దేశం ఖమ్మం సభ వైపు చూస్తున్నదని పేర్కొన్నారు. ఈ వేదికనుంచి సీఎం కేసీఆర్ దేశానికి దిశానిర్దేశం

వివరాలు 2లో..

## సంక్రాంతికి ఆర్టీసీలో 1.21 కోట్ల మంది ప్రయాణం



హైదరాబాద్(శుభ తెలంగాణ):సంక్రాంతి పండగ సందర్భంగా ఈ నెల 11 నుంచి 14 వరకు 1.21 కోట్ల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని ఆ సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. గతేడాది సంక్రాంతితో పోలిస్తే దాదాపు 5 లక్షలు మంది ఎక్కువగా బస్సుల్లో ప్రయాణించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బందిని సజ్జనర్ అభినందించారు. పండుగ సందర్భంగా ఈ నెల 11 నుంచి 14 వరకు 3,203 ప్రత్యేక బస్సులను నడిపామని వెల్లడించారు. ముందుగా పండుగ రోజుల్లో 2,384 బస్సులను

వివరాలు 2లో..

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు
## వీఆర్ఎస్ ఖాయం



హైదరాబాద్(శుభ తెలంగాణ): సిర్పూర్ నియోజకవర్గం ఆంధ్రా వలస భూస్వామ్య పాలకుల చేతుల్లో కబ్జాకు గురవుతోందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సిర్పూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కోనేరు కొనప్ప నుంచి విముక్తి చేస్తానని చెప్పారు. ప్రాణహిత, చేవెళ్ళ ప్రాజెక్టును గంగలో కలిపి మేడిగడ్డకు తరలించారని ఆరోపించారు. 10 ఎకరాల ప్రభుత్వ డంపింగ్ యార్డును ఫేక్ పేపర్లు సృష్టించి స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. సిర్పూర్ నియోజకవర్గంలో భూ

వివరాలు 2లో..

# ధర్మ యుద్ధం..

# తెలంగాణ సిద్ధం

- మొదటి పేజి తరువాయి

విధానాలను బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అడుగడుగునా ఎండగడుతున్నారు. 'అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్' అనే నినాదాన్ని బీఆర్ఎస్ ఎత్తుకున్నది. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయ విప్లవం దేశానికి ఆదర్శంగా నిలిచింది. రైతుబంధుతో స్ఫూర్తిపొందిన కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని చేపట్టడం, మిషన్ భగీరథ స్ఫూర్తిగా 'హర్‌ఘర్ జల్' పథకాన్ని తేవటం, మిషన్ కాకతీయను కాపీ కొట్టి 'అమృత్ సరోవర్' అమలు చేయటం.. ఇలా పలు తెలంగాణ పథకాలను కేంద్రం, రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్తు, కాళేశ్వరం, పాలమూరు, సీతారామ ఎత్తిపోతల పథకాలతో ప్రతి ఎకరాకు సాగునీటిని రాష్ట్రప్రభుత్వం అందిస్తున్నది. రైతుబంధు ద్వారా రూ.65 వేల కోట్లను పెట్టుబడి సాయంగా కేసీఆర్ ప్రభుత్వం అందించింది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణ వ్యవసాయ రంగం.. నేడు దేశానికి అన్నం పెట్టే స్థాయికి చేరింది. దళితబంధుతో దళితులను వ్యాపారవేత్తలుగా రాష్ట్ర ప్రభుత్వం మారుస్తున్నది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న ఖమ్మం బహిరంగసభపై జాతీయస్థాయిలో ఆసక్తి నెలకొన్నది.

**బీఆర్ఎస్ భారీ బలప్రదర్శన**

బుధవారం ఖమ్మంలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభ దేశంలో బీజేపీయేతర పార్టీల బలానికి, బీఆర్ఎస్ నిర్మాణశక్తికి వేదికగా నిలువనున్నది. బీఆర్ఎస్ వెంట వస్తున్న ఎస్పీ, ఆప్, సీపీఐ, సీపీఎం సహా అనేక పార్టీలను ఏకం చేయగల సత్తా సీఎం కేసీఆర్‌కు ఉన్నదని దేశంలో జరుగుతున్న పరిణామాలు స్పష్టంచేస్తున్నాయి. మోదీని నిలువరించటమే కాకుండా దేశ ప్రజల యోగక్షేమాల కోసం చిత్తశుద్ధితో పనిచేసే నాయకత్వ పటిమ కేసీఆర్‌లోనే ఉందని బీజేపీయేతర పార్టీలు విశ్వసిస్తున్నాయి.

**సభకు భారీ బందోబస్తు**

ఖమ్మంలో ఈ నెల 18న నిర్వహించనున్న భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) బహిరంగసభకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు సీఎం కేసీఆర్‌తోపాటు మూడు రాష్ట్రాల సీఎంలు, యూపీ మాజీ సీఎం, ఇతర ముఖ్య నేతలు రానున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు గట్టి భద్రత చర్యలు చేపడుతున్నారు. ఇందులోభాగంగా బందోబస్తు ఏర్పాట్ల పర్యవేక్షణకు ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులను నియమిస్తూ డీజీపీ అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 18న సీఎం కేసీఆర్ ముందుగా ఖమ్మం సమీకృత కలెక్టరేట్‌ను, తరువాత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అనంతరం మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం బీఆర్ఎస్ బహిరంగ సభలో పాల్గొంటారు. కలెక్టరేట్ ప్రారంభం, బహిరంగ సభ బందోబస్తును వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్యవేక్షిస్తారు. రూట్ బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాలతోపాటు లా అండ్ ఆర్డర్ వంటి వాటిని మల్టీజోన్-2 ఐజీపీ షానవాజ్ ఖాసీం పర్యవేక్షిస్తారు. మొత్తం కార్యక్రమ ఇన్‌చార్జులుగా మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్

వ్యవహరించనున్నారు. ఐజీపీ షానవాజ్ ఖాసీం నిర్వహించే కార్యక్రమాలకు గద్వాల జోగులాంబ జోన్ డీఐజీ చౌహాన్‌ను సహాయకుడిగా నియమించారు. ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి నిర్వహించే విధులకు రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ కే రమేశ్‌నాయుడు సహాయకుడిగా ఉంటారు. అవసరమైన బందోబస్తు బృందాలను అడిషనల్ డీజీపీ విజయ్‌కుమార్ ఏర్పాటు చేస్తారు. వీరంతా సోమవారం నుంచే ఖమ్మంలో విధులు నిర్వర్తించాలని డీజీపీ ఆదేశించారు.

# తక్షణమే పీఆర్సీ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్ :** తక్షణమే వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ఏర్పాటు చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు జులై 1 నుంచి జీతాలు చెల్లించాలని తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సీఎం కేసీఆర్ కు లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నాడు ఉద్యోగులు, ఉపాధ్యాయులు 42 రోజుల పాటు సకల జనుల సమ్మె చేస్తే ఆనాటి ప్రభుత్వం దిగొచ్చిందని బండి సంజయ్ తెలిపారు. పార్లమెంటులో బీజేపీ మద్దతుతో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది స్వరాష్ట్రం ఏర్పాటైందని వివరించారు. కానీ, స్వరాష్ట్రంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల హక్కులను కాపాడాల్సిన మీరు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి వారిని అడుగడుగునా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. "ప్రతి నెల 1వ తేదీన జీతాలు తీసుకోవడం ఉద్యోగుల హక్కు. కానీ సక్రమంగా జీతాలు చెల్లించకుండా వారి హక్కులను కాలరాస్తున్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన 4 డీఏలను కూడా ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నారు. పీఆర్సీ అమలు విషయంలోనూ మోసం చేస్తున్నారు. సీఆర్ బిశ్వాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తొలి పీఆర్సీ నివేదికను 2018 జులై 1 నుంచి అమలు చేయాల్సి ఉన్నా, 21 నెలలు అమలు చేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇబ్బందిపెట్టారు. ఈ ఏడాది జూన్ 30తో మొదటి పీఆర్సీ గడువు ముగుస్తుంది. ఈ ఏడాది జులై 1 నుంచి కొత్త పీఆర్సీ అమల్లోకి రావాలి. కానీ ఇంతవరకు పీఆర్సీ కమిషన్ నియమించకపోవడం అన్యాయం. పీఆర్సీ నివేదిక లేకుండా పీఆర్సీ ఎట్లా అమలు చేస్తారు? మీ వైఖరి చూస్తుంటే ఏదో రకంగా కాలయాపన చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ ఎగ్గొట్టాలనే ధోరణి కనిపిస్తోంది. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని తక్షణమే కొత్త పే రివిజన్ కమిషన్ ఏర్పాటు చేయాలని బీజేపీ తెలంగాణ విభాగం తరపున డిమాండ్ చేస్తున్నాం. మూడు నెలల గడువు విధించి నివేదిక తెప్పించుకుని, ఈ ఏడాది జులై నుంచి కొత్త పీఆర్సీ అమలు చేయాలని కోరుతున్నాం. లేనిపక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన బీజేపీ ఉద్యమిస్తుంది" అని బండి సంజయ్ తన లేఖలో స్పష్టం చేశారు.

## 40% టీచర్లకు బదిలీలు

- మొదటి పేజి తరువాయి

అవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ రూపకల్పనపై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన సోమవారం సమీక్షించారు. జీవో-317లో భాగంగా బదిలీ అయిన టీచర్లకు తాజా బదిలీల్లో అవకాశాలు తక్కువని అధికారులు చెప్తున్నారు. బదిలీకి రెండేండ్ల సర్వీసు తప్పనిసరి నిబంధన ఇందుకు కారణం. నిరుడు స్థాన చలనం పొందినవారు 25 వేలకు పైగా ఉన్నారు.

**మార్గదర్శకాలిలా !**

ప్రభుత్వ, స్థానిక సంస్థల టీచర్లకు యాజమాన్యాల వారీగా పదోన్నతులు, బదిలీలు చేపడుతారు. సీనియార్టీ లిస్టులు యాజమాన్యాల వారీగానే విడుదల చేస్తారు.

పరస్పర బదిలీలు, అంతర్ జిల్లా బదిలీలు, స్పౌజ్ కోటా బదిలీల్లో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు వచ్చిన టీచర్లు సీనియార్టీ జాబితాలో చివరన ఉంటారు.

కొత్త జోనల్ విధానం ప్రకారమే స్కూల్ అసిస్టెంట్, హెచ్ఎం గ్రేడ్-2 పోస్టులకు పదోన్నతులు కల్పించి, బదిలీలు చేపడుతారు. గరిష్ఠంగా ఎనిమిదేండ్ల సర్వీసు పూర్తయిన వారిని బదిలీ చేయడం తప్పనిసరి కాగా, కనిష్ఠంగా రెండేండ్ల సర్వీసు పూర్తయిన వారు కూడా బదిలీకి అర్హులే.

**సంక్రాంతి టీచర్లకు సుదినం**

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టేలా సీఎం కేసీఆర్ ఆదేశాలివ్వడం సంతోషదాయకం. ఈ ఏడాది సంక్రాంతి టీచర్లందరికీ సుదినం. చేపట్టాల్సిన ప్రక్రియపై కొన్ని సూచనలు చేశాం. పదోన్నతులు, బదిలీలతోపాటే పండిట్, పీఈటీల అప్‌గ్రెడేషన్ ప్రక్రియను చేపట్టాలని కోరాం. దీనిపై త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం. ఈ అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు.

%--% శ్రీపాల్‌రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, టీటీజేఏసీ చైర్మన్

## రిమోట్ ఓటింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు. జుఎవీలపై ఉన్న అనుమానాలను ఇప్పటివరకూ ఈసీ నివృత్తి చేయలేదని, అలాంటప్పుడు రిమోట్ ఓటింగ్ యంత్రాలను ఎలా విశ్వసిస్తామని ప్రశ్నించారు. అభివృద్ధి చెందిన అమెరికా, ఇంగ్లాండ్ దేశాలే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను పక్కన పెట్టాయన్నారు. నిత్యం బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేస్తున్న విషయాలు బయటకు వస్తున్నాయని, అలాంటప్పుడు ఎక్కడో విదేశాల్లో ఉన్న వ్యక్తి పేరుతో వేసే ఓట్లను ఎలా నమ్మగలం అని ప్రశ్నించారు. విదేశాల నుంచే ఓటరు తన ఓటు వేస్తున్నాడా..? హ్యాక్ చేస్తున్నాడా..? అని ఎలా తెలుసుకోగలం అని అనుమానాలు వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో సిఐ4ఆర్

- మొదటి పేజి తరువాయి

సంరక్షణ అంశాలపై ఈ కేంద్రం అధ్యయనం చేయనుంది. భారతదేశంలో సీ4ఐఆర్ విభాగాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి.

**తెలంగాణ సత్తాకు నిదర్శనం : కేటీఆర్**

లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న అనుకూలతలు, సత్తాకు ఈ కేంద్రం ఏర్పాటే నిదర్శనమని మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణతోపాటు ప్రపంచవ్యాప్తంగా లైఫ్ సైన్సెస్ రంగం ఎదుగుదల, ఎకో సిస్టం పెంపొందించడానికి ఈ కేంద్రం ఏర్పాటును ముందడుగుగా భావించాలని అన్నారు. జీవ శాస్త్రం, ఆరోగ్య రంగంలో ఉన్న అవకాశాలను భారతదేశం అందిపుచ్చుకోవడానికి ఈ కేంద్రం దోహదపడగలదని అన్నారు.

**ఉపాధి కల్పనలో కీలక పాత్ర : బోర్గ్ బ్రెండే**

హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో అగ్రగామిగా నిలిచేందుకు భారతదేశానికి అవకాశం ఉన్నదని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అధ్యక్షుడు బోర్గ్ బ్రెండే పేర్కొన్నారు. ప్రభుత్వం, పరిశ్రమల మధ్య సమన్వయంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయాల్లో సీ4ఐఆర్ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లో సీ4ఐఆర్ ఏర్పాటు వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

**హైదరాబాద్‌కు మంచి ట్రాక్ రికార్డు : శ్యామ్**

వ్యాక్సిన్‌లు, ఎన్నో ఔషధాల తయారీలో భారతదేశం, హైదరాబాద్‌లకు మంచి ట్రాక్ రికార్డు ఉన్నదని వరల్డ్ ఎకనామిక్ ఫోరం హెల్త్ కేర్ హెడ్ డాక్టర్ శ్యామ్ బిషెన్ పేర్కొన్నారు. నాలుగో పారిశ్రామిక విప్లవ సాంకేతికతను ఉపయోగించుకొని ఆరోగ్య సంరక్షణలో గ్లోబల్ పవర్ హౌస్‌గా ఇండియా మారుతుందని తెలిపారు. ఈ ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్రమే నాయకత్వం వహిస్తుందని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో వినూత్న మార్పులు తేవడంతోపాటు రోగులకు సౌకర్యాలను మెరుగుపరచడంలో ఈ కొత్త కేంద్రం కీలక పాత్ర పోషించగలదన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు

# వీఆర్ఎస్ ఖాయం

- మొదటి పేజి తరువాయి

కబ్జాల వెనక మంత్రి కేటీఆర్ హస్తం ఉందని వ్యాఖ్యానించారు. రేషన్ బియ్యం కుంభకోణంలో కూడా ఎమ్మెల్యే కోనేరు కొనప్ప హస్తం ఉందన్నారు. కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ నాయకులు నిర్వహించిన 'బహుజన రాజ్యాధికార మహాసభ'లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు.

సీనియర్ ఆఫీసర్ రాణి కుమిదిని కాదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా శాంతికుమారిని నియమించడం ఎంత వరకు సమంజసం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు వీఆర్ఎస్ పలకడం

ఖాయమని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు బీఎస్పీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. స్థానికులకు 70 శాతం, బయటివారికి 30 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్పీఎం)లో బయటివారికి మాత్రమే అవకాశాలు కల్పిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## సంక్రాంతికి ఆర్టీసీలో 1.21 కోట్ల మంది ప్రయాణం

- మొదటి పేజి తరువాయి

నడపాలని నిర్ణయించామని, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అదనంగా మరో 819 బస్సులను నడిపినట్లుగా సజ్జనర్ వివరించారు. సంక్రాంతికి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ తమ సంస్థను ఇలానే ప్రోత్సహించాలని కోరారు.

ఇక పండక్కి సొంతూళ్లకు వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యే ప్రయాణికుల కోసం దాదాపు 3 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని సజ్జనర్ తెలిపారు. అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి 212 ప్రత్యేక బస్సులు ఉన్నాయన్నారు. మంగళ, బుధవారాల్లో ఈ బస్సులు నడుస్తాయని చెప్పారు. రాబోయే రెండు, మూడు నెలలు ఆర్టీసీకి ఎంతో కీలకమన్న సజ్జనర్.. అధికారులందరూ బాగా పని చేయాలని ఆదేశించారు.

## మహిళలకు ఏడాదికి రూ.24 వేలు ఇస్తాం

కర్ణాటకలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. త్వరలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మహిళలకు నగదు హామీలు ఇస్తోంది. తాము అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2 వేలు చొప్పున ఏడాదికి రూ.24 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. ఈ మేరకు 'గృహ లక్ష్మి' పథకం గురించి ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కర్ణాటకలో పర్యటిస్తున్నారు. ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, 'గృహ లక్ష్మి' పథకం తీరుతెన్నులను వివరించారు. నగదును నేరుగా మహిళల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. ప్రతి మహిళ స్వావలంబన సాధించడమే తమ లక్ష్యమని, ఈ దిశగా మహిళలకు తోడ్పాటు అందించడం కోసమే ఈ 'గృహ లక్ష్మి' పథకానికి రూపకల్పన చేసినట్టు ప్రియాంక గాంధీ వివరించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ 'గృహ జ్యోతి' పథకంలో భాగంగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ ను ఉచితం ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'గృహ లక్ష్మి' పథకంతో మహిళలను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది.

## మహిళలపై ఆంక్షలను రద్దు చేయం

- మొదటి పేజి తరువాయి

మహిళలకు విద్య, ఉద్యోగావకాశాలను కల్పిస్తామని తాలిబాన్లు చెప్పినప్పటికీ ఆ దిశగా వారు ఒక్క అడుగు కూడా వేయలేదు. అంతేకాదు రోజురోజుకూ మహిళల హక్కులను హరిస్తూ వస్తున్నారు. అక్కడి మహిళలపై కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. తాజాగా తాలిబాన్ అధికార ప్రతినిధి జబివుల్లా ముజాహిద్ మాట్లాడుతూ... మహిళలపై ఆంక్షలను రద్దు చేయడం కుదరదని చెప్పారు. ఇస్లామిక్ చట్టాన్ని ఉల్లంఘించే చర్యలను అనుమతించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. షరియా చట్టాన్ని వ్యతిరేకించేవారిని ఉపేక్షించేది లేదని చెప్పారు. షరియా చట్టానికి లోబడే అన్ని అంశాలను నియంత్రిస్తామని తెలిపారు. మహిళల హక్కులకు ప్రాధాన్యతను ఇచ్చేది లేదని స్పష్టం చేశారు.

## మధ్యతరగతి వారిపై ఎప్పుడూ పన్నులు వేయలేదు

- మొదటి పేజి తరువాయి

సీతారామన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటివరకు పలు బడ్జెట్లు ప్రవేశపె ట్టానని, ఏ బడ్జెట్ లోనూ మధ్యతరగతి వారిపై పన్నులు వేయలేదని స్పష్టం చేశారు. మధ్యతరగతి ప్రజల కష్టాలు తనకు తెలుసని, తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచే వచ్చానని ఆమె వెల్లడించారు. మధ్యతరగతి వారిని మరింత సమస్యలకు గురిచేసేలా పన్నులు వేయలేదని, వారికి మరిన్ని సేవలు అందిస్తామని వివరించారు. ఇకపైనా తమ ప్రభుత్వం మధ్యతరగతి వర్గం అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు. అంతేకాదు, మధ్యతరగతి ప్రజలు భారీ ఎత్తున నగరాలకు వలస వెళుతున్న నేపథ్యంలో దేశంలో స్మార్ట్ సిటీల అభివృద్ధిపై దృష్టి పెట్టామని తెలిపారు. రూ.5 లక్షల వరకు పూర్తిగా పన్ను మినహాయింపునిస్తున్నామని వెల్లడించారు. దేశంలోని 27 నగరాల్లో మెట్రోరైలు వ్యవస్థలు తీసుకొచ్చామని, మెట్రోరైలు వ్యవస్థలు మధ్యతరగతి వారికి ఎక్కువగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. తాము నేరుగా మధ్యతరగతి ప్రజల జేబుల్లోకి డబ్బులు వేయడంలేదని, వారికి అవకాశాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.

## 24న కొండగట్టులో 'వారాహి'కి పవన్ కల్యాణ్ ప్రత్యేక పూజలు

- మొదటి పేజి తరువాయి

వారాహి వాహనానికి కూడా అదే రోజు పుణ్యక్షేత్రం కొండగట్టులో పూజలు జరిపించనున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. 2009లో ఎన్నికల ప్రచారం కోసం ఇక్కడికి వచ్చినప్పుడు హైటెన్షన్ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం జరగ్గా, కొండగట్టు అంజనేయస్వామి కటాక్షంతోనే ప్రమాదం నుంచి బయటపడినట్టు పవన్ కల్యాణ్ ప్రగాఢంగా విశ్వసిస్తారని వివరించింది. అందుకే తాను తలపెట్టే అతి ముఖ్యమైన కార్యక్రమాలు కొండగట్టు ఆలయం నుంచే ప్రారంభించడాన్ని ఆయన శుభసూచకంగా భావిస్తారని ఆ ప్రకటనలో వెల్లడించింది."ఈ క్రమంలో రాజకీయ క్షేత్ర పర్యటనల కోసం రూపొందించిన వారాహిని ఇక్కడ నుంచే ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం తెలంగాణ జనసేనకు చెందిన ముఖ్యనేతలతో సమావేశం అవుతారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అనుసరించే వ్యూహం, చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించి దిశానిర్దేశం చేస్తారు" అని ఆ ప్రకటనలో జనసేన పార్టీ వివరించింది.అంతేకాదు, ఇదే రోజున అనుష్టు నరసింహ యాత్ర (32 నారసింహ క్షేత్రాల సందర్శన)ను ప్రారంభించాలని పవన్ కల్యాణ్ సంకల్పించినట్టు తెలిపింది. ఇందులో భాగంగా తొలుత ధర్మపురిలోని శ్రీలక్ష్మీ నారసింహ క్షేత్రంలో పూజలు జరిపి శ్రీకారం చుడతారని, ఆ క్రమంలో మిగిలిన 31 నారసింహ క్షేత్రాలను సందర్శిస్తారని వెల్లడించింది.

## కేసీఆర్ యాదాద్రి టూర్.. ఆర్జిత సేవలు బంద్

- మొదటి పేజి తరువాయి

గంటల వరకు నిర్వహించే బ్రేక్ దర్శనాలను కూడా రద్దు చేశారు. ఆలయంలో జరిగే ఆర్జిత సేవలు, నిత్యకల్యాణం కార్యక్రమాలను ఆలయంలో అంతరంగికంగా ఆలయ అధికారులు నిర్వహించనున్నారు. సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో అధికారులు యాదగిరిగుట్టలో హెలీప్యాడ్? సిద్ధం చేశారు. భద్రతా ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ పరిశీలించారు. లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం అనంతరం ఖమ్మంలో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగసభకు సీఎం కేసీఆర్ సహా జాతీయ నేతలు వెళ్లనున్నారు. బీఆర్ఎస్ తొలి సభ కావడంతో సెంటిమెంట్‌గా లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకోవాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఖమ్మంలో బీఆర్ఎస్ సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

## చరిత్ర మార్చేలా ఖమ్మం సభ

- మొదటి పేజి తరువాయి

చేస్తారని చెప్పారు. తెలంగాణలో ఎనిమిదేండ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం దేశవ్యాప్తంగా 157 మెడికల్ కళాశాలలు మంజూరు చేయగా, తెలంగాణకు ఒక్కటి కూడా కేటాయించకుండా వివక్ష చూపుతున్నదని మండిపడ్డారు. అయినా సీఎం కేసీఆర్ జి ల్లాకు ఒకటి చొప్పున 33 మెడికల్ కళాశాలలు కేటాయించారని చెప్పారు. విద్య, వైద్యం తోపాటు అనేక రంగాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. తెలంగాణ దేశానికి రోల్ మాడల్‌గా మారిందని చెప్పారు. ఖమ్మం సభకు ప్రజలను సమీకరించాల్సిన బాధ్యత కార్పొరేటర్లు, నాయకులపై ఉందని చెప్పారు. ఖమ్మంలో జరిగిన అభివృద్ధి చూసి తాను ఎంతో నేర్చుకున్నానని, అదే స్ఫూర్తితో సిద్దిపేటను అభివృద్ధి చేసినట్టు చెప్పారు. ఖమ్మం నగర అభివృద్ధికి సుమారు రూ.1,300 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. అనంతరం కార్యకర్తలతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు.

**ఖమ్మంపై సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక అభిమానం:మంత్రి పువ్వాడ**

సీఎం కేసీఆర్‌కు ఖమ్మం జిల్లా అంటే ప్రత్యేక అభిమానం అని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. కొత్తగూడెం, ఖమ్మానికి మెడికల్ కళాశాలలు మంజూరు చేశారని, కొత్త కలెక్టరేట్లు నిర్మించారని మీడియాతో తెలిపారు. సమావేశంలో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు, ఎమ్మెల్యే రాములునాయక్, డీసీసీబీ చైర్మన్ నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కృష్ణ చైతన్య, కార్పొరేటర్లు పాల్గొన్నారు.o

## ఒకే కుటుంబంలో నలుగురి ఆత్మహత్య

**హైదరాబాద్ :** హైదరాబాద్ లోని హబ్సిగూడలో విషాదకర ఘటన చోటుచేసు కుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అపార్ట్ మెంట్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతి చెందిన వారిలో దంపతులతో పాటు మరో మహిళ, నాలుగేళ్ల బాలిక ఉన్నారు. మృతులను ప్రతాప్ (34), సింధూర (32), ఆద్య (4), ప్రతాప్ తల్లిగా గుర్తించారు. చెన్నైలోని బీఎండబ్ల్యూ కార్ల షోరూమ్ లో ప్రతాప్ డిజైనర్ మేనేజర్ గా పని చేస్తున్నారు. సింధూర హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లో ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్ గా పని చేస్తున్నారు. కుటుంబ కలహాలే ఆత్మహత్యలకు కారణమని భావిస్తున్నారు. తొలుత ఆద్యకు ఉరి వేసి, ఆ తర్వాత కుటుంబం అంతా ఉరి వేసుకున్నట్టు తెలుస్తోంది.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
15 జనవరి 2023
www.subhatelangana.in



## పట్టణ స్థాయి సమావేశంలో మంత్రికి మర్యాదపూర్వకంగా కలిసిన వైస్ చైర్మన్ కోటిలింగం..



డోర్నకల్ మండల కేంద్రంలో ఈనెల 18వ తారీఖున ఖమ్మం జిల్లాలో కెసిఆర్ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని డోర్నకల్ పట్టణ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ కవిత, స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్, డోర్నకల్ యువ నేత డిఎస్ రవిచంద్ర, వారికి డోర్నకల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటిలింగం మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చులు ఇచ్చి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు

## ఒక చైన్ స్నాచర్ అరెస్ట్




**ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైరమల్ గూడా చెందిన జిహెచ్ఎంసి స్వీపర్ చేతల బావమ్మ(50) భర్త దివంగత వీరయ్య ఎల్బీనగర్ ఎస్బిహెచ్ కాలనీలో వీక్లీ మార్కెట్ కూరగాయల కొనుగోలు చేసేందుకు వెళ్ళింది కూరగాయలు కొనుక్కున్న తర్వాత ఆమె నడకదారిన తన నివాసానికి తిరిగి వస్తున్న సమయంలో ఎస్బిహెచ్ కాలనీకి చేరుకోగా స్పెండర్ బైక్ నిందితుడు సోలయ్య ఆమెను వెంబడించి మెడలో నుండి 27 గ్రాముల గొలుసు లాక్కొని పారిపోయాడు. అతను ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాకు చెందిన గూడెం సోలయ్య,అలియాస్ శామ్యుల్(36) తండ్రీ చిన్న సామన్న, హైదరాబాదుకు వలస వచ్చే మొదట్లో ప్రవేట్ డ్రైవర్ గా పని చేసేవాడు. ఆన్లైన్ ఫుడ్ డెలివరీ యాప్ లో పనిచేయడం ప్రారంభించాడు అతని సంపాదన అతని కుటుంబ అవసరాల నిమిత్తం సరిపోక విలాసాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించేందుకు చైన్ స్నాచింగులకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు. నిందితుడి వద్ద లక్ష 30 వేల రూపాయలు, ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్. చౌహాన్ ఐపీఎస్, డీసీపీ ఎల్బీనగర్ సన్ ప్రీత్ సింగ్, ఎసిపి ఎల్బినగర్ పి,శ్రీధర్ రెడ్డి, ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బి. ఉపేందర్ రావు,ఎల్బీనగర్ పోలీస్ డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్లు, క్రైమ్ సిబ్బందిని సిపి అభినందించారు.

## అనార్థులకు అండగా నిలిచిన చీఫ్ విప్ వినయ్ భాస్కర్

- **రోడ్డు కు ఇరువైపులా చలికి వణుకుతూ పడుకున్న అభాగ్యులకు బ్లాంకెట్ మరియు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పిండి వంటలు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ జిల్లా లో సోమవారం పలు కార్యక్రమాలు ముగించుకొని క్యాంపు కార్యాలయానికి వెళ్తున్న సందర్భంలో రోడ్డుకు ఇరువైపులా చలికి వణుకుతూ పడుకున్నా వారిని చూసి చలించి పోయిన ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ తాత్కాలిక పరిష్కారానికి తక్షణమే స్వంత ఖర్చులతో ట్రైసిటీ వ్యాప్తంగా రోడ్డుకు ఇరువైపులా పడుకుంటూన్నా వారి కోసం బ్లాంకెట్ మరియు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వారికి పిండి వంటలు అందించి శాశ్వత పరిష్కారం కోసం నగరంలో పునరావాస కేంద్రం ఏర్పాటుకై ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఎముకలు కొరికే చలిలో చాలా మంది కుటుంబ సమస్యలు మరియు ఇండ్లలో గోడవలతో మరి కొందరు మతిస్థిమితం లేకుండా ఇబ్బంది పడుతున్నారని. కొంతమందిని ఆరాదీస్తే వారి దయనీయమైన స్థితి కలచివేసిందని ఆయన అన్నారు.మతి స్థిమితం లేకుండా రోడ్లపై ఉంటున్న వారి సామాజిక బాధ్యతను సమాజంలోని వారు మానవతా దృక్పథంతో తీసుకోవాలని కోరారు.ఇట్టి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం వసతి కేంద్రాలను ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,కల్పలత సూపర్ బజార్ వైస్ ఛైర్మన్ ఎం.డి షఫీ, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు డా.బొల్లికొండ వీరేందర్,సామాజిక వేత్త బి.ఆర్.ఎస్ నాయకులు దోమకుంట్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలోని రెడ్ బకెట్ బిర్యానీ షాప్ ను సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వ ర టాకీస్ రోడ్ రెడ్ బకెట్ నందు బిర్యానీ కొనుగోలు చేసిన సాయి రామ్ అనే కస్టమర్ బిర్యానీ తినే సరికే వాంతులు అవ్వడం తో అతని పిర్యాదు మేరకు మున్సిపల్ కమీషనర్ పి.రామానుజుల రెడ్డి ఆదేశంల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,జనార్దన్ రెడ్డి మరియు సిబ్బంది కొండేటి వెంకన్న ,పిడమర్తి ప్రసాద్ ,రాజేష్ కలిసి షాప్ ను పరిశీలించగా చికెన్ వాసన వొస్తుండటం తో షాపును సీజ్ చేయడం జరిగింది

# గోదావరి వరద బాధితుల గోడు...కలెక్టర్ కి వినతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కి వినతి పత్రం ఇచ్చిన గోదావరి వరద ముంపు బాధితుల పోరాట కమిటీ మరియు నిరుపేద గృహకల్ప సాధన కమిటీ నాయకులు.

2022 జులై 17న గౌరవ ముఖ్యమంత్రి భద్రాచలం వచ్చి గోదావరి వరద ముంపుకు గురైన ప్రజలకు మెట్ట ప్రాంతంలో ఇండ్లు నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఇండ్లు లేని నిరుపేదలు ఇంటి కిరాయిలు భరించలేక నానా అవస్థలు పడుతున్న పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఫారెస్ట్ రెవెన్యూ భూముల మధ్య హద్దులు నిర్ణయిస్తామని, అనంతరం బాధితులను గుర్తించి గృహాలు నిర్మిస్తామని చెప్పారు. ఫారెస్ట్ వాళ్లు పేదలపై దౌర్జన్యం చేయకుండా ఫారెస్ట్ వారిని కట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం-మణుగూరు సబ్ డివిజన్ కమిటీ నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, పోరాట కమిటీ అధ్యక్షుడు ఎట్టి లక్ష్మణ్, పోరాట కమిటీ సభ్యులు సున్నం భూలక్ష్మి, పొడిమి రాధ, కొమరం భద్రమ్మ, కురసం సుజాత, సువర్ణపాక అనంతలక్ష్మి, పర్సిక రమణ, కురసం సుజాత, చిడుం ప్రశాంత్, బండ్ల మునెమ్మ, గజ్జల అలివేలు, ముత్యాల సత్యనారాయణ, కొండపనేని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ముంపు బాధితులకు మరియు ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు,

**ఇండ్లు కేటాయించాలని కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన పోరాట కమిటీ నాయకులు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కి వినతి పత్రం ఇచ్చిన గోదావరి వరద ముంపు బాధితుల పోరాట కమిటీ మరియు నిరుపేద గృహకల్ప సాధన కమిటీ నాయకులు. 2022 జులై 17న గౌరవ ముఖ్యమంత్రి భద్రాచలం వచ్చి గోదావరి వరద ముంపుకు గురైన ప్రజలకు మెట్ట ప్రాంతంలో ఇండ్లు నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఇండ్లు లేని నిరుపేదలు ఇంటి కిరాయిలు భరించలేక నానా అవస్థలు పడుతున్న పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఫారెస్ట్ రెవెన్యూ భూముల మధ్య హద్దులు నిర్ణయిస్తామని, అనంతరం బాధితులను గుర్తించి గృహాలు నిర్మిస్తామని చెప్పారు. ఫారెస్ట్ వాళ్లు పేదలపై దౌర్జన్యం చేయకుండా ఫారెస్ట్ వారిని కట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం-మణుగూరు సబ్ డివిజన్ కమిటీ నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, పోరాట కమిటీ అధ్యక్షుడు ఎట్టి లక్ష్మణ్, పోరాట కమిటీ సభ్యులు సున్నం భూలక్ష్మి, పొడిమి రాధ, కొమరం భద్రమ్మ, కురసం సుజాత, సువర్ణపాక అనంతలక్ష్మి, పర్సిక రమణ, కురసం సుజాత, చిడుం ప్రశాంత్, బండ్ల మునెమ్మ, గజ్జల అలివేలు, ముత్యాల సత్యనారాయణ, కొండపనేని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబనికి ఆర్థిక సహాయం

- **అందజేసిన మాజీ సర్పంచ్ రాజునాయక్**

**ఇబ్రాహీంపట్నం,** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన జాపాల నర్సింహా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం 11 గంటలకు తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న రాజునాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చి నివాళులు అర్పించి 10,000/ రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేసారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సహాయం చేసిన రాజునాయక్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి కొండాపురం శ్రీశైలం, నిట్టి బీరప్ప, కందికంటి రాందాస్, కొండాపురం యాదయ్య, నెర్ర శ్రీశైలం,కొండాపురం నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామోదర



మండల పరిధిలోని ఇసోజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతలపల్లి భూమయ్య గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా దామోదర రాజనర్సింహ హాజరయి రిబ్బన్ కట్ చేసి నూతన గృహ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, నత్తి దశరథ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ఇమ్రాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి, మాణిక్య రెడ్డి, మల్లారెడ్డి,సుధాకర్, అంజయ్య, నరేంద్ర, సాజిత్,శ్రీకాంత్ గౌడ్,నగేష్,గణపతి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో విడత కంటి వెలుగును కలిసికట్టుగా విజయవంతం చేయాలి.......







- **దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి**
- **చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య.......**
- **కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని కలిసికట్టుగా టీమ్ వర్క్ గా పని చేసి విజయవంతం చేయాలని చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,**
- **వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి అన్నారు.**

**తొర్రూర్ డివిజన్ :** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి సహకారంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలంగాణలో అంధత్వ నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి కార్యక్రమం అని అన్నారు.

సీఎం కేసీఆర్ గారు దీనిని పట్టుదలతో చేస్తున్నారు. మొదటి దశ కంటి వెలుగు కార్యక్రమం బాగా సక్సెస్ అయిందని. అదే స్ఫూర్తితో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెన్షన్లకు వచ్చిన రెస్పాన్స్ కంటే పెద్ద ఎత్తున దీనికి వస్తుందని ఇది మంచి కార్యక్రమం అన్నారు.

దేశంలో మన దగ్గర తప్ప ఎక్కడా చేయడం లేదని సీఎం కేసీఆర్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డాక్టర్లను నియమించి దీనిని చేస్తున్నారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని ప్రతి వార్డులో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ఇది ప్రభుత్వ పథకమని 18 సంవత్సరముల పైబడిన వారు ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకొని ఉచితంగా కంటి పరీక్ష చేయించుకొని కంటి పరీక్ష అద్దాలను తీసుకోవాలన్నారు.

ఈ వంద రోజుల కార్యక్రమం గురించి పట్టణం లో బోర్డులు పెట్టీ బాగా ప్రచారం చేయాలి. కంటి పరీక్షలు విజయవంతం చేయడానికి ప్రతివార్డుకు ఒక వార్డ్ ఆఫీసర్. బిల్ కలెక్టర్. ఆర్ పి. ఆశ వర్కర్ అంగన్వాడి వర్కర్ ను నియమించామన్నారు. వారి దగ్గర ఉన్న బుక్లెట్లో ఈ కార్యక్రమం పూర్తి వివరాలు ఉంటాయి.

శనివారం, ఆదివారం తప్ప వారంలో అన్ని రోజుల్లో క్యాంప్స్ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్,మెడికల్ ఆఫీసర్లు మీరజ్,జ్వలిత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు. భూసాని రాము, తుణం రోజా,సంగీత రవి, పేర్ల యమునా జంపా, సునీత జై సింగ్, నరకూటి గజానంద్,చకిలేల అలివేలు, దొంగరి రేవతి శంకర్, కర్నే నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్,కొలుపుల శంకర్.బిజ్జాల మాధవి అనిల్, కోఆప్షన్ సభ్యులు గుండాల యాకాంతనరసయ్య, మహమ్మద్ జలీల్, కుర్ర కవిత శ్రీనివాస్,జలకం శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ రాజు, అంగన్వాడి సూపర్వైజర్%ు%టీచర్స్,వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు, ఆర్పీలు,ఆశాలు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విమలకు సంక్రాంతి సేవా రత్న పురస్కారం




**తొర్రూర్ డివిజన్ :** సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న తొర్రూరు వాసి,ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు ధరావత్ విమల కు సేవా రత్న పురస్కారాలను సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు.జనని ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు తొర్రూరులోని ఎల్ వైఆర్ గార్డెన్ లో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ధరావత్ విమలకు సేవా రత్న పురస్కారాన్ని సిడబ్ల్యూసి చైర్ పర్సన్ నాగవాణి,తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ లతో కలిసి విమలకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ విమల చేస్తున్న సామాజిక సేవలు, ధర్మాశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి పేదలకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు.

సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపును తీసుకురావాలని మంత్రి సూచించారు.

అనంతరం విమల మాట్లాడుతూ సామాజిక సేవలో సంతృప్తి ఉందని,దానిలో భాగంగా ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి పేదలకు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి అనేక సేవా సంస్థలు పురస్కారాలకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. బంగారం నగలు చీరలు అయితే బీరువాలో దాచిపెడతాం కానీ అవార్డును మాత్రం ఇంట్లో ఎదురుగా పెట్టుకుంటామన్నారు.అవార్డు అందుకోవడం వల్ల చాలా తృప్తిగా ఉంటుందని అన్నారు.ఈ సేవా రత్న పురస్కారాలు తన సామాజిక బాధ్యతను పెంచాయని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్,జనని గ్రూప్, సభ్యులు కస్తూరి పులేందర్, చిలకమారి భాస్కర్, ఎనగందుల సంతోష్ కుమార్,శ్రావణ్ కుమార్,ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్టు గౌరవ అధ్యక్షులు ధరావత్ విశ్వనాథ్, బానోతు కృష్ణ,ప్రధాన కార్యదర్శి ధరావత్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్లతరబడి సమస్యకు ఎట్టకేలకు మోక్షం! టీచర్ల బదిలీలు, పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్

ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సంక్రాంతి కానుకను ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతులకు ఎట్టకేలకు మోక్షం లభించినట్లయింది. సీఎం కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బదిలీలు, పదోన్నతులు ప్రక్రియను చేపట్టేందుకు అధికారులు కసరత్తులు చేపడుతున్నారు. మంత్రి హరీష్ రావు నివాసంలో విద్యాశాఖ అధికారులు,

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
మంగళవారం | మేడ్చల్
17 జనవరి 2023
www.subhatelangana.in



# సమాజ సేవకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా....
# సామాజిక సేవకురాలు మండలి విమలమ్మ.




సమాజ సేవకు, ఆపదలో ఉన్నవారికి తన వంతుగా సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని సామాజిక సేవకురాలు మండలి విమలమ్మ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్మికులకు ప్లేట్లు, నోములను అందజేశారు. ప్రతిరోజు కార్మికులు పచ్చదనం పరిశుభ్రతకు ఎంతో కృషి చేస్తారని వారి సేవల పట్ల కొనియాడారు. సమాజ సేవకు అందరూ సహకరించాలని, సేవ చేసే భాగ్యం కలగడం పట్ల భగవంతునికి కృతజ్ఞతురాలన్నారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ తో పాటు మంచి రోజులు, తదితర సమయంలో తన తోచినంత బహుమతులు, చిన్నపాటి సహాయాలు అందజేస్తూ ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. పిట్లం తో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రజలు మండలి విమలమ్మ సేవల పట్ల పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండలి లక్ష్మి, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

● శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి



**తొర్రూర్ డివిజన్ :** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు ముగ్గుల పోటీలు, యువతకు క్రీడా పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి గూడెల్లి అఖిల, ద్వితీయ బహుమతి పబ్బోజు భార్గవి, తృతీయ బహుమతి బూరుగు కావేరి మరియు క్రీడా పోటీలలో ప్రథమ బహుమతి బీజేపీ శివాజీ టీం, ద్వితీయ బహుమతి ఖానాపురం టీంలకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు నవయుగ యూత్ అసోసియేషన్ సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రీడా పోటీలు మరియు చిన్నారులకు కూర్చీ పరుగులను నిర్వహిస్తున్నారని, ముగ్గుల పోటీలలో పెద్ద, చిన్న అనే తేడా లేకుండా పాల్గొని, అధ్భుతంగా ముగ్గులతో రంగులు అద్ది ప్రదర్శించారని కొనియాడారు. రాబోయే రోజుల్లో దాతలు ముందుకు వస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యూత్ అధ్యక్షుడు మార్క ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి, ఆదరించి ఎటువంటి ఆటంకం లేకుండా యూత్ సభ్యులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళా రంగంలో రాణిస్తున్న అమ్మాపురం గ్రామానికి చెందిన గట్టు నవీన్ కుమార్, యాసారాపు రాంబాబు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గుంటుక వెంకటేష్, సలహాదారులు మార్క శ్రీనివాస్, గట్టు సతీష్, రాంబాబు, నవీన్, మాచర్ల అరవింద్, కొత్తూరు కరుణాకర్, పబ్బోజు విజయ్, పున్నం సారయ్య, బొమ్మెర భాష, మురళి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించుకోవాలి




**తొర్రూర్ డివిజన్ :** తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామంలో గ్రామీణ సంస్కృతిని, సాంప్రదాయాలను పెంపొందించుకునే ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ముఖ్యమైన పండుగల సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. అదే సదుద్దేశంతో ఈసారి కూడా ఆదివారం నాడు మకర సంక్రాంతి సందర్భంగా శ్రీ కేతిరెడ్డి రంగారెడ్డి మరియు వారి యొక్క అబ్బాయి మధుకర్ రెడ్డి గార్ల సహాయంతో వెంకటాపురం సేవా ట్రస్ట్ ద్వారా వ్యవస్థాపకులు కొండ యాకన్న గారి ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.

కొండ యాకన్న మాట్లాడుతూ ముగ్గుల పోటీలో అధిక సంఖ్యలో 60 మంది మహిళలు పాల్గొన్నారు. 8 మంది మహిళలకు నగదు బహుమతులు రంగారెడ్డి గారి చేతుల మీదుగా కొండ యాకన్న గారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. పోటీలో పాల్గొన్న మిగతా వారందరికీ టిఫిన్ బాక్స్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఉత్సాహ భరిత వాతావరణంలో ముగ్గుల పోటీలు జరిగాయి. ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు వేసిన రంగవల్లులు చూపరులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మన సంస్కృతి, సాంప్రదాయాలను అందరం భవిష్యత్ తరాలకు తెలియజేయాలని కోరుతూ మరియు రంగారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. మునుముందు కూడా వెంకటాపురం సేవా ట్రస్ట్ ద్వారా దాతల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బల్ల ప్రభాకర్, సోమన్న, ధారవత్ వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి ఇద్దరికి గాయాలు



**తొర్రూర్ డివిజన్ :** నిన్నటి రోజు మద్దిరాల మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన వల్లపు ప్రవీణ్ తన స్నేహితులతో కలిసి రాత్రి తొర్రూర్ సినిమా చూడడానికి వచ్చి టూవీలర్ పై తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో మాటేడు గ్రామ శివారు దగ్గర %నూ% పెట్రోల్ పంపు దగ్గర వారికి ఎదురుగా వస్తున్నటువంటి టూవీలర్ ను నడిపే వ్యక్తి ఢీకొట్టడంతో ప్రవీణ్ అక్కడికక్కడే మృతిచెందగా మిగిలిన ఇద్దరికీ స్వల్ప గాయాలైనవి. అని మృతుడి తండ్రి వల్లపు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సతీష్ తెలిపారు.

# హనుమకొండ డిస్టిక్ క్యాలెండర్ ఆవిష్కరించిన లైబ్రరీ సెక్రటరీ జన్ను ఆనంద్ కుమార్



**తొర్రూర్ డివిజన్ :** వరంగల్ జిల్లా జనవరి 16 సోమవారము జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జామరూతి ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ జన్ను ఆనందు, అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ చేతుల మీదుగా, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగ జన్ను ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ సమాజంలో చేస్తున్న సోషల్ కార్యక్రమాలు సామాజిక సేవలు చేయడం అభినందనీయమని అన్నారు, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరిన్ని కార్యక్రమాలు చేయాలని సభ్యులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు రాజు,మహేష్,తదితరులు పాల్గొన్నారు,

# పిట్లం మార్కెట్ ఎవరికి వరిస్తుందో.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి వరిస్తుందోనని ఉత్కంఠ నెలకొంది పిట్లంలం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ఆశావహుల్ను ఎక్కువగా ఉండడంతో పదవి ఎవరిని వరిస్తుందోనని సర్వత్ర ఉత్కంఠ నెలకొంది ముఖ్యంగ్గా చైర్మన్ పదవి ఆశపడే వారిలో మా రెడ్డి కృష్ణారెడ్డి దొర ఉన్నట్టు తెలుస్తుంది. మారెడ్డి కృష్ణారెడ్డి దొర గతంలో కూడా మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశారు . అతనికి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేసిన అనుభవం, రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నట్టు తెలుస్తుంది . తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కి సన్నిహితుడు కావడంతో మంత్రి అండదండలు పుష్కలంగా ఉన్నట్లు , అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే హన్మంతు షిండే సహకారం పూర్తిగా ఉన్నట్లు తెలుస్తుంది . అంతేకాక ఎమ్మెల్సీ రాజేశ్వర్ సొంత మనిషి మరియు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ దయ కూడా బాబు దొరకు ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో ఇతని తండ్రి పిట్లంం గ్రామానికి సర్పంచిగా పనిచేశారని సర్పంచిగా ఉన్నప్పుడు గ్రామానికి ఎనలేని సేవ చేశారని ఇతని కుటుంబంపై ప్రజలకు ఎనలేని విశ్వాసంం ఉందని బడుగ్ను బలహీన వర్గాలకు ఎంతగానో సేవ చేశారని ఇండ్లు లేని నిరుపేదలకు గూడ్ను సౌకర్యం కల్పించారని, ఇతని కుటుంబంం పై ప్రజలకు ఎనలేని మమకారంం ఉందని తెలుస్తుంది. మొత్తం మీద మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇతనికి ఇస్తే బాగుంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# డోర్నకల్ మీదగా వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు స్వాగతం పలికిన బిజెపి నాయకులు..



తెలుగు రాష్ట్రాల మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రారంభం దీనిని చూసేందుకు బిజెపి నాయకులు ప్రజలు తరలి వచ్చారు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య పరుగులు పెట్టనున్నది. ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి వీడియో లింక్ ద్వారా జెండా ఊపి ఈ రైలు ప్రారంభించారు సందర్భంగా డోర్నకల్ మీదగా పరుగులు పెడుతున్న విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ డోర్నకల్ రైల్వే స్టేషన్ లో ఆదివారం మధ్యాహ్నం బిజెపి నాయకులు కలిసి స్వాగతం పలికారు ప్రజలకు అందుబాటులో కొత్తగా టెక్నాలజీతో తమ గమ్యాన్ని త్వరగా చేరుకునే విధంగా వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు వచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వద్దిరాజి రామచంద్రరావు, ఎంపీటీసీ మదన్లాల్, డోర్నకల్ మండల అధ్యక్షులు బాసని నాగేష్, డోర్నకల్ పట్టణ అధ్యక్షులు దేవా నాయక్, గణేష్, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం కేసీఆర్ బహిరంగంగా సభకు తరలిరావాలి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం వ్యాప్తంగా ఈ నెల 18 వ తారీఖున ఖమ్మం జిల్లాలో కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చాన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు ఎంపీ కవిత స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ మాట్లాడుతూ.. డోర్నకల్ మండల నుండి సుమారు నాలుగువేల మంది తరలి రావాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్యం లో రైతులకు రైతు బంధు రైతు బీమా ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అని .. నరేంద్రమోడీ చరమగీతం పాటే తోలి సభ.. ఖమ్మం సభ అని,వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కి 100 సీట్లు వస్తాయని బీజేపీ 10 సీట్లు కాంగ్రెస్ 15 సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు ఈ సభా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డోర్నకల్ యువ నేత డిఎస్ రవిచంద్ర, మున్సిపాలిటీ చైర్మన్ వాంకడోత్ వీరన్న, డోర్నకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నున్న రమణ, ఎంపీపీ బాలు నాయక్, వైస్ చైర్మన్ కోటిలింగం, పట్టణ అధ్యక్షులు విద్యాసాగర్, జెడ్పిటిసి కమల రామనాథం, వాట్ కౌన్సిలర్ సురేందర్ జెన్, గౌస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డ్ నెంబర్లు, ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజలకు కనుమ పండుగ శుభాకాంక్షలు

● రైతులు పశువులు, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ

● మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూర్ డివిజన్ :**ఏడాది పాటు వ్యవసాయంలో సాయపడిన పశువులు ప్రకృతిని పూజించే గొప్ప పండుగ కనుమ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అన్నారు. రాష్ట్ర ప్రజలకు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

పూలను, పశువులను, ప్రకృతిని పూజించడం మనకున్న గొప్ప సంస్కృతి అని, దానిని కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందించాలన్నారు.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో పండుగలు గొప్పగా జరుగుతున్నాయని, వాటికి పూర్వ వైభవం వచ్చింది అన్నారు.

ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాల్లోనే వారి ఉనికి, చరిత్ర ఉందని, వాటిని పరిరక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం గొప్ప కృషి చేస్తోంది అన్నారు.

బతుకమ్మకు గిన్నిస్ బుక్ రికార్డ్, రామప్పకు యునెస్కో గుర్తింపు, రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి అనేక పథకాలతో తెలంగాణకు ప్రపంచవ్యాప్త కీర్తి తేవడం అందులో కొన్ని ఉదాహరణలు అన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచంలో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి, స్వయం సమృద్ధిగా చేసి, రైతులు ఈ సంక్రాంతి, కనుమను దేశం మొత్తం మరింత సంతోషాలతో జరుపుకునేందుకే ముఖ్యమంత్రి కేసిఆర్ గారు భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు చేశారని, దీనిని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.

మరోసారి రాష్ట్ర ప్రజలకు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### సమాజ సేవకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా....

సామాజిక సేవకురాలు మండలి విమలమ్మ

సమాజ సేవకు, ఆపదలో ఉన్నవారికి తన వంతుగా సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని సామాజిక సేవకురాలు మండలి విమలమ్మ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్మికులకు ప్లేట్లు, నోములను అందజేశారు. ప్రతిరోజు కార్మికులు పచ్చదనం పరిశుభ్రతకు ఎంతో కృషి చేస్తారని వారి సేవల పట్ల కొనియాడారు. సమాజ సేవకు అందరూ సహకరించాలని, సేవ చేసే భాగ్యం కలగడం పట్ల భగవంతునికి కృతజ్ఞతురాలన్నారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ తో పాటు మంచి రోజులు, తదితర సమయంలో తన తోచినంత బహుమతులు, చిన్నపాటి సహాయాలు అందజేస్తూ ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. పిట్లం తో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రజలు మండలి విమలమ్మ సేవల పట్ల పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండలి లక్ష్మి, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు



**టేకులపల్లి :** సంక్రాంతి రోజున పల్లెల్లో రంగురంగుల ముగ్గులతో ఆడపడుచులు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు విజేతలకు స్థానిక సర్పంచ్ మద్రాస్ తండా పంచాయితీ కొండగలబోడు బోడు గ్రామంలోని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన స్థానిక సర్పంచ్ మాలోత్ రాజేందర్ నాయక్ 17 మంది కీ బహుమతి అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యూత్ గ్రామ పెద్దలు జర్పుల. రాజేందర్,జర్పుల. వీరన్న కాశీరాం ,జర్పుల. అశోక్. రవి.కేలోత్. వీరన్న. తారాచంద్. సుందర్ లచ్చు. రాందాస్. రా%శీ%జి. శ్రీను. లింగన్న పాల్గొన్నారు .

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com